



## నేటి నుండి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు చారిత్రక ప్రాధాన్యత కలిగిన శ్రీ మహిషాసుర మర్ధిని అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిపాలన అధికారి యార్లగడ్డ శ్రీనివాస్, అర్చకులు స్వామి సతీష్ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో శనివారం వారు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు శ్రీదేవి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సకల సన్నాహాలు పూర్తి చేసినట్లు వివరించారు. ప్రతిరోజు ఉదయం ఆరు గంటల నుండి భక్తులకు అమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి, ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆలయంలో అమ్మవారికి పూజలు చేసి, జగన్మాత దివ్య ఆశీస్సులు పొంది తరించవలసినదిగా కోరారు.


# సూర్య

17

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,15 అక్టోబర్ 2023




## వృద్ధులకు సేవ చేయడం పుణ్యకార్యం

### ప్రేమాలయం సేవలు ఎనలేనివి - జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ దంపతులు





**ఏలూరు,మేజర్‌న్యూస్:** వృద్ధులకు సేవ చేయడం పుణ్యకార్యమని ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు.శనివారం మధ్యాహ్నం కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ,వారి సతీమణి డాక్టర్ మానస ఏలూరులోని ప్రేమాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూఅనాధ వృద్ధులకు తోడూ, నీడై,ప్రేమ ఆప్యాయతానురాగాలను చవిచూపిస్తూ ఆశ్రయం కల్పిస్తున్న ప్రేమాలయం సేవలు ఎనలేనివని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ప్రశంసించారు. ప్రేమాలయంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రేమాలయం ప్రాంగణంలో ప్రశాంత వాతావరణం నెలకొని ఉండటం ఆరోగ్యదాయకం అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రేమాలయం ప్రాంగణమంతా కలెక్టర్ దంపతులు పరిశీలించి చూశారు. సకల సౌకర్యాలతోపాటు, వైద్య ఆరోగ్య సదుపాయాలు కూడా కల్పిస్తూ, వృద్ధుల ను కంటికి రెప్పలా కాపాడుతున్న ప్రేమాలయం కమిటీ ప్రతినిధులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.

ప్రేమాలయంలోని వృద్ధులు అందరికీ పెన్షన్లు అందుతున్నాయా ?అని కలెక్టర్ ఆరా తీశారు. అందని వారికి పెన్షన్లు మంజూరు చేయించే చర్యలు తీసుకోవాలని తమ వెంట వచ్చిన ఏలూరు తహసిల్దార్ సోమశేఖర్ ను కలెక్టర్ ఆదేశించారు.మహాలయ అమావాస్య సందర్భంగా తమ తల్లిదండ్రుల పేరిట ప్రేమాలయంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. వృద్ధులకు కలెక్టర్ దంపతులు ఎంతో అప్యాతతో తమ స్వహస్తాలతో వడ్డన చేసి ఎంతో ఆనందం పొందారు. కలెక్టర్ వెంట ఏలూరు తహసిల్దార్ సోమశేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.తొలుత ప్రేమాలయం కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ దంపంతులను సాదరంగా ఆహ్వానించారు. ప్రేమాలయం కమిటీ గౌరవ అధ్యక్షులు టి వి సుబ్బారావు, కార్యదర్శి మురళీ కృష్ణ, కమిటీ సభ్యులు చెన్న వెంకట్రామయ్య, ఆలపాటి నాగేశ్వరరావు, గొర్ల రామారావు, కిరణ్, శేషగిరిరావు, చిత్రాలయ రాంబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 16 నుండి ఈవీఎంల పరిశీలన కోసం ఏర్పాట్లు

### - అధికారులకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశం



**భీమవరం, మేజర్‌న్యూస్:** ఈనెల 16వ తేదీ నుండి ఈవీఎంలు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమం నిర్వహించ డం జరుగుతుందని, ఇందుకోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు.శనివారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ఫస్ట్ లెవెల్ చెకింగ్ కు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు తూచా తప్పక పాటించాలన్నారు. ఈవీఎం గోడౌన్లలో నిర్వహించే ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ కోసం అవసరమైన సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేం దుకు కోసం సన్నద్ధత అత్యంత కీలకమన్నారు. ఇందుకోసం ఎలాంటి ఆటంకం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, అవసరమైన లైట్లు ఏర్పాటు చేయాల న్నారు. ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని సజావుగా నిర్వ హించేందుకోసం త్వరగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈవీఎం గోడౌన్ వద్ద బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారిని ఆదేశించారు. ఐడి కార్డు లేకుండా ఎవరికి గోడౌన్ లోనికి అనుమతి లేదని, విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఐడి కార్డ్ జారీ చేయాలన్నా రు.అవసరమైన లేబర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు, పారి శుద్ధ్య కార్మికులకు విధులను కేటాయించాలన్నారు. గోడౌన్ లోపలకు ఎవరికి సెల్ ఫోన్ లు అనుమతించడం జరగదని స్పష్టం చేశారు.ఈవిఎంలు ఫస్ట్ లెవెల్ చెకింగ్‌అనంతరం నూతన గోడౌన్ లోనికి మార్చడం జరుగుతుందని, నూతన గోడౌన్ ను అన్ని వసతులతో సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్‌చెకింగ్ విధులను అధికారులు, సిబ్బంది నిబద్ధతతో నిర్వహించి, పొరపాట్లకు తావులేకుండా చూడాలనికలెక్టర్‌ఆదేశించారు .ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, డిఆర్వో కె.కృష్ణవేణి, ఆర్డీవో దాసిరాజు, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్యామల, మున్సిపల్ ఇంజనీర్ త్రినాధరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎస్. శ్రీనివాసరావు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, డి ఎస్ ఓ ఎన్.సరోజ, ఈవీఎం ల ప్రత్యేక అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ ఎం.సన్యాసిరావు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి కార్యదర్శిగా జట్ల రాంబాబు



టి.నర్సాపురం మేజర్ న్యూస్ : ఏలూరు జిల్లా బిజెపి కార్యదర్శిగా టి నర్సాపురం మండలం శ్రీరామవరం కు చెందిన జట్ల రాంబాబు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ నియామక పత్రం అందజేశారు. కాగా రాంబాబు మొదట నుండి భారతీయ జనతా పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తగా ఉండి, పార్టీ అభివృద్ధికి ఆయన వంతు కృషి చేశారు. బిజెపి పార్టీ అంటే ఎంతో అభిమానంతో ఆ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. తనకు జిల్లా కార్యదర్శి పదవి ఇచ్చినందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపన చౌదరికి, జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ కు, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని రాంబాబు పేర్కొన్నారు. తన శక్తి వంచన లేకుండా కృషి చేసి ప్రధాని మోడీ ఆశయాలను, ఆదర్శాలను అమలు చేస్తానని, బిజెపి అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## వైస్ -ఎంపీపీని పరామర్శించిన వైసీపీ నేత గుడాల గోపి



**యలమంచిలి/పాలకొల్లు, మేజర్ న్యూస్:** యలమంచిలి మండలం కనకాయ లంక గ్రామంలో వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స (ఆపరేషన్) చేయించుకొని ఇంటికి చేరుకున్నారు విషయం తెలుసుకొన్న పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ వైసీపీ గుడాల గోపి పరామర్శించారు.. అనంతరం వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాస్ కొంత ఆర్థిక సహాయం అందించిన గుడాల శ్రీహరి గోపాలరావు అందించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోత్తురి బుచ్చిరాజు సర్పంచ్, నెల్లి ఆనంద్ , మోకా ప్రేమచంద్ ,, మందా లంక చిరంజీవి అనిశెట్టి ధర్మారావు , బొంతు వెంకట కర్ణారెడ్డి రెడ్డి వలవల ధర్మరావు పొత్తూరి శ్రీనివాస్ రాజు , తోటకూర సత్యనారాయణ రాజు , నర్సింహామూర్తి, శ్రీధర్, కనకాయలంక గ్రామ కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

## భార్య కాపురానికి రాకపోవడంతో పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకున్న భర్త



**చాట్రాయి / ముసునూరు, మేజర్ న్యూస్:** పిల్లలతో సహా భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రాకపోవడంతో మానసిక క్షోభకు గురైన భర్త పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్ప డిన సంఘటన శనివారం నూజివీడు నియోజకవర్గం పరిధిలోని చాట్రాయి మండలం ఆరుగోలను పేట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తిరువీధుల శ్రీనివాసరావు పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకోవడంతో, స్థానికులు అందించిన సమాచారంతో హుటాహుటిన 108 అంబులెన్స్ బాధితుడిని విజయవాడ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కుటుంబీకుల నుంచే చంద్రబాబుకు హాని

### ఏమైనా జరిగితే భువనేశ్వరి లోకేష్‌లదే బాధ్యత

**- కెమెరామెన్ గంగతో రాంబాబు సినిమాను ఉటంకించిన డిప్యూటీ సీఎం కొట్టు**



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** చంద్రబాబుకు తన కుటుంబీకుల నుంచే హాని పొంచి ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుకు ఏమైనా జరిగితే దానికి భువనేశ్వరి, లోకేష్ లు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన కెమెరామెన్ గంగతో రాంబాబు సినిమాను ఉటంకించారు. పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు లో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ నటించిన కెమెరామెన్ గంగతో రాంబాబు సినిమాలో ఒక మాజీ ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కొడుకు మధ్య జరిగిన సన్నివేశాలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న తండ్రి ప్రజల్లో సానుభూతి కోసం ఏడుస్తున్నట్లు నటించడంతో ప్రజల్లో సానుభూతి వస్తుందని, ఆ తర్వాత ఎన్నికలు దగ్గర పడేకొద్దీ ఇదేం ఉంది ముందు ముందు ఇంకా చూపిస్తాను ప్రజల సానుభూతి కూడా కడతాను అని మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆ తండ్రి చెప్పడంతో పదవ మీద కన్ను వేసిన ఆ మాజీ సీఎం కొడుకు తండ్రిని చంపేస్తాడు అంటూ కెమెరామెన్ గంగతో రాంబాబు సినిమాలో సన్నివేశాలను మంత్రి కొట్టు సత్యనారాయణ ఈ సందర్భంగ ఉటంకించారు. తన భయం ఏమిటంటే భువనేశ్వరి, లోకేష్ లు కలిసి చంద్రబాబుకు హాని తలపెడతారేమోనని మంత్రి కొట్టు అనుమానం వ్యక్తం చేశారు.ఆనాడు కట్టుకున్న భర్త చంద్రబాబు తన కన్నతండ్రి ఎన్టీ రామారావు కు వెన్నుపోటు పొడిచి పదవి నుంచి దించేసి చివరకు చావుకు కారణమైన కూతురుగా భువనేశ్వరి కనీసం స్పందించలేదని గుర్తు చేశారు. చంద్రబాబుకు ఏమైనా జరిగితే భువనేశ్వరి, లోకేష్ లు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. తెలుగుదేశం, జనసేన పార్టీలో కొమ్మక్కై తప్పుడు రాజకీయాలు చేస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ హెచ్చరించారు.

## చంద్రబాబు ఆరోగ్యం పై నిర్లక్ష్యం వహిస్తే మూల్యం తప్పదు

**టిడిపి ఇన్చార్జి బొరగం శ్రీనివాస్**



**బుట్టాయిగూడెం: మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్యం పై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గం ఇన్ చార్జ్ బొరగం శ్రీనివాస్ అన్నారు. బాబుతో నేను కార్యక్రమాన్ని శనివారం బుట్టాయిగూడెం లోని సంత మార్కెట్, ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనపై ప్రజలకు వివరించారు.మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండించారు.ఈ సందర్భంగా బొరగం శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూప్రజాదరణ పొందిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడు ని జైల్లో పెట్టి కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా ఇబ్బందికి గురి చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ యండ్ర ప్రగడ శ్రీనివాసరావు పార్లమెంట్ రైతు కార్యదర్శి గద్దె అబ్బులు, పంచాయితీ ఉప సర్పంచ్ కుందుల శ్రీను రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సున్నం నాగేశ్వరావు, జిల్లా అధికార ప్రతినిధి జారం చాందిని, రాష్ట్ర ఎస్సీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మనెల్లి బాలు కృష్ణంరాజు మద్దిపాటి శ్రీను మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొబ్బర ఎలీషా తెలుగు యువత సోషల్ మీడియా కోఆర్డినేటర్ మట్రి రమేష్, కుంజం నాగు ఎండపల్లి నాగు తదితరులు ఉన్నారు.

## విద్యార్థి దశనుంచే బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి



**కైకలూరు, మేజర్ న్యూస్:** విద్యార్థి దశనుంచే బ్యాంకు సేవలు వినియోగించు కొని, ప్రతి ఒక్కరు పొదుపు చేయటం అలవర్చు కోవాలని ఇండియన్ బ్యాంక్ మండవల్లి శాఖ మేనేజర్ బొంతు దుర్గారావు అన్నారు. మండవల్లి మండలం లోకుమూడి జిల్లాపరిషత్ హైస్కూల్లో శుక్రు,శనివారం లో 100 మంది విద్యార్థులకు జీరో బ్యాలెన్స్ తో ఖాతాలను తెరచి పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆర్థిక అక్షరాస్యత, పొదుపు, బ్యాంకు లావాదేవీల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వ హించారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ విద్యార్థులు పొదుపుపై అవగాహన పెంపొందించు కోవడంవల్ల ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలి, దురలవాట్లకు దూరంగా ఉండి మంచి పౌరులుగా ఎదుగుతారన్నా రు.మండవల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో 150 మంది విద్యార్థులకు,లింగాల హైస్కూల్లో 200 మంది విద్యా ర్థులకు జీరో అకౌంట్ తెరచినట్లు,జీరో బ్యాలెన్స్‌తో సులభంగా బ్యాంకు ఖాతానుతెరవచ్చని పేర్కొన్నారు.....ఈరోజు ఖర్చుచేయవలసింది రేపు ఖర్చు చేసుకోవ టమే పొదుపు అంటే.. దానివలన పేదరికం పోతుంద న్నారు.మహిళల ఆర్థిక స్వావలంబన కార్యక్రమంలో పొదుపు ఒక ముఖ్యమైన అడుగుఅని, పొదుపు చే యటం వల్లప్రయోజనాలను ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఏలూరు జిల్లా కన్వీనర్ ఎల్.ఎస్. భాస్కర రావు అన్నారు. పలుమార్లు పాఠశాలకు వచ్చి విద్యా ర్థులచేత జీరో ఖాతాలను తెరపించి పాసు పుస్తకాల ను కూడా అందించటంపై హెచ్ఎం వెంకటేశ్వరరావు వారి స్టాఫ్ మేనేజర్ దుర్గారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి నాగేశ్వరరావు, సాయిబాబా, డి అనిల్, టిహరిబాబు, వివేణు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల గోడౌన్ వద్ద పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్‌న్యూస్:** 16వ తేదీన జరగబోయే ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ఏర్పాట్లను ఈవీఎం గోడౌన్ వద్ద పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ కె.కృష్ణవేణి, ఆర్డీవో దాసిరాజు, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్యామల, మున్సిపల్ ఇంజనీర్ తినాధరావు, ఎలక్షన్ సూపరిం టెండెంట్ ఎల్ నరసింహారావు, ఇతర ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

## రూడా చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డికి సత్కారం



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** పెనుమంట్ర గ్రామానికి చెందిన హైదరాబాద్ అమీర్ పేట సత్య టెక్నాలజీస్ అధినేత కర్రి సుబ్బారెడ్డి, శాంతి పెనుమంట్ర గ్రామదేవత కనకదుర్గ అమ్మవారి కి దాత ఆరు లక్షల రూపాయలు విలువ చేసే వెండి చీర ను శనివారం కనకదుర్గమ్మ గుడిలో పూజలు హెూమం చేసి అలంకరించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు రుడా చైర్మన్, మేడపాటి షర్మిల రెడ్డి, అమ్మవారిని దర్శించుకున్నారు అలాగే దాతలను కర్రి సుబ్బారెడ్డి, శాంతి లను సన్మానించారు, దాతలు కూడా షర్మిలారెడ్డిని సన్మానించారు పూజలు చేసిన అనంతరం భోజనాలు పలహారాలు పెట్టారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ తవనంపూడి సాయి నారాయణ రెడ్డి, దేవస్థానం పాలక మండలి సభ్యులు కొవ్వూరి మోహన్ రెడ్డి, నల్లిమిల్లి గణపతి రెడ్డి, నల్లిమిల్లి రామిరెడ్డి, సత్తి చిరంజీవి రెడ్డి, వెంపన శ్రీనివాసరాజు, పెద్దలు గ్రామస్తులు మరియు పెనుమంట్ర వైఎస్ఆర్సిపి గ్రామ అధ్యక్షులు తేతల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

## మార్చ్ ఫాస్ట్‌లో ప్రథమ స్థానం సాధించిన సెయింట్ జోసఫ్ విద్యార్థులు




**రాజమహేంద్రవరం/ పెదవేగి, మేజర్ న్యూస్:** డాక్టర్ వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 23వ అంతర్ కళాశాలల గేమ్స్ పోటీలు రాజమహేంద్రవరం జిఎస్ఎల్ మెడికల్ కళాశాల నిర్వహించింది. పోటీలు ఈనెల 13వ తారీకు నుంచి 15వ తేదీ వరకు నిర్వహించిన పోటీలలో ఏలూరు దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాల క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ లో ప్రథమ స్థానం సంపాదించింది. ఆంధ్ర రాష్ట్రంలోని వివిధ మెడికల్, దంత కళాశాలలు పాల్గొన్న క్రీడల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థులు ప్రథమ స్థానం సంపాదించిందని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎన్ నల్లయ్య తెలిపారు. కళాశాల క్రీడాకారులకు కరస్పాండెంట్, సెక్రటరీ ఫాదర్ జి. మోజస్, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ స్లేవరాజు, అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఫెలిక్స్, ఫాదర్ ధర్మరాజు అభినందనలు తెలిపారు.

సూర్య
పశ్చిమ గోదావరి
ఆదివారం,
15 అక్టోబర్ 2023


## చంద్రబాబుకి కీడు జరిగితే జగన్‌దే బాధ్యత



**నూజివీడు, మేజర్ న్యూస్ :** రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యానికి ఏదైనా అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బాధ్యతని మాజీ శాసనసభ్యులు నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముద్రబోయిన వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. శనివారం మధ్యాహ్నం విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబుకు కనీస సౌకర్యాలు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరిస్తుందని అన్నారు. చంద్రబాబు అనారోగ్యంతో ఉన్నట్లు తెలుస్తోందని, మెరుగైన వైద్య సేవలు అందించాలని ముద్రబోయిన వెంకటేశ్వర కోరారు. చంద్రబాబు ఆరోగ్యం విషయంపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతుంటే వైకాపా నాయకులు వెటకారం చేస్తున్నారని ఆరోపించారు.

## తప్పిపోయిన బాలికను అప్పగించిన పోలీసులు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరులోని సత్రంపాడులో 7వ తరగతి చదువుతున్న మైనర్ బాలిక తల్లి పై అలిగి. మధ్యాహ్నం 4.30కి స్కూల్ నుండి ఇంటికి రాకుండా ఎటో వెళ్ళిపోయింది. రాత్రి 9.30 కి ఆమె తల్లి పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయగా, తక్షణమే స్పందించిన ఏలూరు 3 టౌన్ పోలీసులు, విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. శౌరిపురంలో అమ్మాయిని కనుగొని తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించారు. తక్షణమే స్పందించిన ఏలూరు త్రీ టౌన్ హెడ్ కానిస్టేబుల్ ఏసేపు ని అధికారులు ప్రశంసించారు.

# ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరి హక్కు

**– డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ**

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** ఆరోగ్యం ప్రజల హక్కు అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. నా వైద్యం నా ఆరోగ్యం కాపాడాలని రక్షణగా ఉండాలని ప్రభుత్వాన్ని అడిగే హక్కు ప్రజలకు ఉందని పేర్కొన్నారు. అలాగే ప్రజలకు ఆరోగ్యం కల్పించవలసిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందన్నారు. వైకాపా ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఆరోగ్యం కల్పించడానికి ఎంతో బాధ్యతాయుతంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. రెండు నెలలపాటు జరిగే కార్యక్రమంలో ముందుగా ప్రతి ఇంటికి వాలంటీర్ వచ్చే సర్వే చేసిన అనంతరం వాలంటీరు, ఆశా కార్యకర్త, ఏఎన్ఎం 7 రకాల పరీక్షలు ఉచితంగా చేసి టోకెన్ ఇస్తారన్నారు. అనంతరం నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి వచ్చి మరిన్ని పరీక్షలు ఉచితంగా చేయించుకుని మందులు ఉచితంగా పొందాలన్నారు. మెరుగైన వైద్యం అవసరమైన వారిని గుర్తించి రిఫరల్ ఆసుపత్రులకు పంపించి ప్రభుత్వమే ఉచితంగా వైద్యం చేయించడంతోపాటు మందులు కూడా ఇస్తుందన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రాజమండ్రి జిఎస్ఎల్ ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి ఖర్చుకు వెనుకాడకుండా పూర్తి ఆధునిక వైద్య పరీక్షల పరికరాలతో కూడిన కోట్లు రూపాయలు విలువచేసే రెండు మొబైల్ మెడికల్ టెస్టింగ్ యూనిట్లు (రెండు బస్సులు), 20 మంది స్పెషలిస్టులను రప్పించి హాస్పిటల్ ఆన్ వీల్స్ గా మెగా మెడికల్ క్యాంపులో నిర్వహిస్తున్నామని



మంత్రి కొట్టు తెలియజేశారు. దీనికి ఎంత ఖర్చు అయినా తాను సొంతంగా భరించే నియోజకవర్గ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. ఒక ఉద్యమ రూపంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డీవో కే చెన్నయ్య, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైకాల శ్రీనివాసరావు, పెంటపాడు జడ్పిటిసి, ఎంపీపీలు ఉప్పులూరి వరలక్ష్మి, దాసరి హైమావతి, మాజీ జడ్పిటిసి ముప్పిడి సంపత్ కుమార్, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు చెన్నా జనార్దన్ రావు, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు నల్లిమిల్లి గాంధీ రెడ్డి, పెంటపాడు సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ, ఎంపీటీసీలు రెడ్డి సూరిబాబు, నాగమణి, ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాద్ రెడ్డి, గుండుమోగుల సాంబయ్య, నల్లిమిల్లి అంజిరెడ్డి, కర్రి వరహాల రెడ్డి, కొవ్వూరి భాస్కర రెడ్డి, ఎంపీడీవో బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## గృహ దగ్ధం బాధితులకు కొవ్వలి ఫౌండేషన్ సహకారం



**మొగల్తూరు, మేజర్ న్యూస్:** మండలంలోని రామన్నపాలెం పంచాయతీ లక్కు వారి తోటలో ప్రమాదవశాత్తు లక్కు వీరన్న, సత్యవేణిల తాటాకుఇ ళ్ళు పూర్తిగా దగ్ధం అయ్యింది. విషయం తెలుసుకున్న కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ఆదేశాల మేరకు శనివారం ఆ కుటుంబ సభ్యులనుపరామర్శించారు. ఫౌండేషన్ కోశాధికారి కొవ్వలి జయలక్ష్మి ఆ కుటుంబానికిబియ్యం, పప్పులు, తదితర నిత్యవసరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెలాఖరు నాటికి ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఇలా ప్రమాదవశాత్తు గృహాన్ని కోల్పోయిన రెండు పేద కుటుంబాలకు ఫౌండేషన్ తరపున గృహాలు నిర్మించి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 'దేశం' ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ



**మొగల్తూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొగల్తూరులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబుతో నేను అనే కరపత్రాలను శనివారం పంపిణీ చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, జైలుకు పంపిన నేపథ్యంలో నెల రోజుల పైన నరసాపురంలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన దీక్షలు కొనసాగించారు. అనంతరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వం చేస్తున్న కుటిల రాజకీయాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు, ఆ పార్టీ యువ నాయకుడు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చిరు వ్యాపారులు, షాపులలో తిరుగుతూ జరుగుతున్న కుట్రను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామరాజు, నాయుడులు మాట్లాడుతూ రాజకీయాలలో ప్రతిపక్షాలపై కక్షపూరితముగా కేసులు పెట్టడం మునుపెన్నాడు చూడలేదని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిన ఘనుడు జగన్



**నూజివీడు,మేజర్న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి వచ్చాక రాష్ట్రాన్ని అప్పులు పాలు చేయడంతో పాటు అంగన్వాడి కార్యకర్తలను అప్పుల ఊబిలోకి నెట్టాడని ఏలూరు పార్లమెంట్ అంగన్వాడి డ్వాక్రా మహిళా అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొమ్మని విజయ అన్నారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ గోల్లు దుర్గాదేవి, ఏలూరు పార్లమెంట్ అంగన్వాడి డ్వాక్రా మహిళా సెక్రటరీ ముదరకోళ్ళ విజయ లక్ష్మి,, పార్లమెంట్ అంగన్వాడి డ్వాక్రా మహిళా సెక్రటరీ సయ్యద్ నజీమ్ మునిసా, విజయ లు విలేఖరులతో మాట్లాడుతూ అంగన్వాడీల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం ఇవ్వాల్సిన జగన్ రెడ్డి విషాహారాన్ని ఇస్తున్నారన్నారు. ఇందుకు నిదర్శనం చిత్తూరు జిల్లాలో అంగన్వాడి లకు సరఫరా చేసిన ఖర్జూరం ప్యాకెట్లలో పాము కళేబరం రావడమే నిదర్శనం అన్నారు.

## దేవీ శరన్నవరాత్ర మహోత్సవాలకు సిద్ధమైన వాసవి మాత ఆలయం



ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో 56వ శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఎంతో అందంగా వైభవంగా జరుగుతున్నాయని పట్టణ ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని తాడేపల్లిగూడెం శ్రీ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు అన్నారు. గడిచిన మూడు సంవత్సరాల కాలంలో ఎంతో ఆధునీకరణ అభివృద్ధి సహాయ కార్యక్రమాలు నిర్వహించమని ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆర్యవైశ్య సంఘం పూర్వాధ్యక్షులు మరియు ఉత్సవ కమిటీ అధ్యక్షులు వబిలిశెట్టి నటరాజ్ మాట్లాడుతూ గౌరవ అధ్యక్షుడు మారం వెంకటేశ్వరరావు సహాయ సహకారాలతో ఈ సంవత్సరం అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాల ఆధునికరించామని బ్రహ్మశ్రీ కొంపెల్ల శ్రీరామచంద్రమూర్తి రామం వారి ఆధ్వర్యంలో 20 వేద విధ్వంసల పర్యవేక్షణలో ఈ దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఈ పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమం చేస్తున్నామని నటరాజ్ తెలియజేశారు. శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండవల్లి చెన్నా నాగేంద్రరావు మాట్లాడుతూ ఆలోచన మేరకు లక్షలాది రూపాయలతో ఆధునీకరణ పనులు చేశామని రానున్న కాలంలో పట్టణ ప్రజల సహాయ సహకారాలతో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాల్లో సహాయక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ప్రధాన కార్యదర్శి మండ బ్రహ్మాజీ మాట్లాడుతూ అమ్మవారికి లక్ష కుంకుమార్చన, లక్ష్మీ గణపతి హెూమం, సూర్య నమస్కారాలు, లలితా, చండీ హెూమం, సుందరకాండ, శివ పంచాక్షరి, కాలభైరవ జప అనుష్టానములు వంటి ముఖ్యమైన 87 కార్యక్రమాలు దేవాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని భక్తులందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఆర్యవైశ్య సంఘం కోశాధికారి నున్న బాల త్రిపుర సుందర రావు మాట్లాడుతూ విలువైన ద్రవ్యాలతో ప్రతిరోజు మూడు నక్షత్రముల చొప్పున 27 నక్షత్రలకు జపహెూమములు నీరాజనం మంత్రపుష్పములు చతుర్వేద స్వస్తి, దర్బారు సేవ, వంటి సేవా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని తెలియజేశారు. 2023 సంవత్సరానికి గాను రథోత్సవ కమిటీ చైర్మన్గా కొనకళ్ళ హరినాథు ని ఎంపిక చేయడం వారి నేతృత్వంలో కేరళకు చెందిన ఐదు వివిధ వాయిద్య బృందాలను సాంప్రదాయ నృత్యాలతో తాడేపల్లిగూడెం పట్టణ ప్రధాన వీధుల గుండా అమ్మవారి ఊరేగించేందు కు అన్ని ఏర్పాట్లు చేశామని హరినాథ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు వాసవి క్లబ్ ముఖ్యులు డైరెక్టర్లు పూర్వాధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వాసవి పెయింట్స్ పెనుగొండ శ్రీనివాసరావు, చీమకుర్తి రాజశేఖర్, పులవర్తి రాంపండు, ఆలపాటి కృష్ణకుమార్, కొర్లేపర రాము, ఆలపాటి సత్యనారాయణ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కోసం108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు



**కైకలూరు, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుదుని, అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించిన నేపద్యంలో రాజమహేంద్రవరం జైల్లో జుడిషియల్ కష్టడిలో ఉన్న చంద్రబాబు ఆరోగ్యం కుదుట పడి సురక్షితంగా తిరిగి బయటకు రావాలని అలాగే 2024లోముఖ్యమంత్రి కావాలని కోరుతూ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పి జె ఎస్ మాల్యాద్రి ఆధ్వర్యంలో ఈరోజు మంగళగిరి శ్రీ పానకాల లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయం లో 108కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కైకలూరు పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జానీ, రాష్ట్ర యాదవ సాధికారిక కార్యదర్శి తలారి రాజేష్, జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస చక్రవర్తి, జిల్లా యాదవ సాధికారిక కార్యదర్శి గంగుల యేసు రాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇదా వెంకట్ స్వామి , జిల్లా వాణిజ్య విభాగం కార్యనిర్వహక కార్యదర్శి ఆర్ సత్యనారాయణ రాజు , వరాహపట్నం గ్రామ పార్టీ అధ్యక్షుడు పళ్ళెం తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి బాధిత బాలలకు పౌష్టికాహార సరుకుల పంపిణీ



**పాలకొల్లు,మేజర్న్యూస్:** మానవత శాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవి బాధిత పిల్లలకు ప్రతి నెలా పౌష్టికాహార సరుకులు అందించే కార్యక్రమంలో భాగంగా ఈ నెల కార్యక్రమం పాలకొల్లు కొత్తపేట అర్బన్ హెల్త్ సెంటర్‌లో జరిగింది. మన సభ్యులు శిద్దాని బాలశంకర మల్లేశ్వరరావు ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించారు. వారికి పాలకొల్లు మానవత శాఖ తరపున ధన్యవాదాలు. అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ చంద్రశేఖర్, పాలకొల్లు శాఖ డైరెక్టర్స్ బోర్డు కన్వీనర్ ముత్యాల రామారావు, అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ధనాని సూర్యప్రకాష్, సభ్యులు బొక్కా రమాకాంత్, అందెల చిరంజీవి, ముత్యాల శ్రీవాత్సవ ప్రదీప్, పాజిటివ్ పీపుల్ సొసైటీ తరపున శేషారాజ్యం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సెయింట్ థెరిస్సా కళాశాలలో 2 రోజుల అంతర్జాతీయ సదస్సు

ఏలూరు,మేజర్ న్యూస్ :స్థానిక సెయింట్ థెరీసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో ఈనెల 13, 14 వ తేదీల్లో జరిగిన అంతర్జాతీయ సదస్సు అప్లైడ్ సైన్సెస్ అండ్ అడ్వాన్స్డ్ అప్లికేషన్స్ లాంగ్వేజెస్ సోషల్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగాలలో విద్యార్థులు, పరిశోధకులు అధ్యాపకులు వివిధ అంశాలపై పత్ర సమర్పణ గావించారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు రీసెర్చ్ స్కాలర్సు తమ పరిశోధన పత్రాలను అంతర్జాల బహిర్జాల వేదికలపై సమర్పించారు. ఈ రెండు రోజుల విజ్ఞాన భాగస్వామ్యం, నిపుణుల చర్చలతో బహుళ రంగాలలో అత్యాధునిక సాంకేతికత పరిణామాన్ని వివరించాయి. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ దేశాల విద్యార్థులు పరిశోధకులు,అధ్యాపకులు తమ పరిశోధనా పత్రాల ద్వారా సమర్పించిన అంశాలపై అవగాహన విద్యార్థినులకు ఎంత



ఉపయోగకరమైనది అన్నారు ఐ ఏం ఆర్ ఎఫ్ చైర్మన్ ప్రొఫెసర్ రత్నాకర్. పత్ర సమర్పకులకు సర్టిఫికెట్లు అవార్డుల ప్రదానంతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ మరియా క్రిస్టియా ఎగ్జామినేషన్ సిస్టర్ సుశీల, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇకటా ఛాంపియన్‌షిప్ విజేతలకు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి అభినందనలు



**ఏలూరు,మేజర్ న్యూస్** ఏలూరు కరాటే మాస్టర్ చిందాడి తేజ బాబీ నేతృత్వంలో 3వ అంతర్జాతీయ ఆన్‌లైన్ ఇకటా ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన విజేతలకు దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అభినందించారు. ఏలూరు క్యాంపు కార్యాలయంలో వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిందాడి తేజ బాబీ ఎమ్మెల్యే కి, సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 5 వరకు జరిగిన టోర్నమెంట్ లో 18 దేశాల నుండి 2000 కు పైగా విద్యార్థులు ఆన్‌లైన్ ఇకటా లో పాల్గొనడం జరిగిందని వివరించారు. ఆ పోటీల్లో తమ విద్యార్థులు 9 మంది పాల్గొని 5 బంగారు, 4 వెండి పతకాలను సాధించిన విషయాన్ని తెలియజేశారు

పతకాలు సాధించిన విద్యార్థుల పేర్లు:
కంకిపాటి నిహారిక (బంగారం పతకం)
వై బాల భార్గవి (బంగారు పతకం)
డి శోభారాణి (వెండి పతకం)
కెర్రే సిందూ (బంగారు పతకం)
పర్వతం సాయిరామ్ (వెండి పతకం)
చిందాడి తేజ బాబీ (బంగారు పతకం)
సోంగా నాగమణి (బంగారు పతకం)
గుజ్జుల దేదీప్య (వెండి పతకం)
గొట్రు శ్రావ్య భార్గవి (వెండి పతకం)

ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి పతకాలు సాధించిన వారందరినీ అభినందించి, భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించి, నగదు బహుమతులను అందజేశారు.

## ఎస్సై ఉద్యోగాల ఫైనల్ పరీక్షలను పరిశీలించిన డిఐజి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు రేంజ్ పరిధిలో శనివారం జరుగుతున్న సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాల ఫైనల్ పరీక్షల కేంద్రాలను తనిఖీలు నిర్వహించిన ఏలూరు రేంజ్ డిఐజి జి.వి.జి అశోక్ కుమార్. ఏలూరు పట్టణంలో ఏర్పాటు చేయబడిన పరీక్షా కేంద్రాలు సిఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ, సిఆర్ఆర్ పాలిటెక్నిక్ కాలేజీ ,సి ఆర్ ఆర్ మహిళా కళాశాల, సిఆర్ఆర్, అటానమస్ డిగ్రీ కాలేజీ సెంట్ దేరిస్సా కళాశాల నందు ఏర్పాటు చేయబడిన పరీక్షా కేంద్రాలను పరిశీలన చేసి అక్కడ ఎస్సై పరీక్ష ఫైనల్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలన చేశారు. వారి బయోమెట్రిక్ ను ఫోటో గ్రాఫులను పరిశీలన చేసి పరీక్షా కేంద్రాలలో అనుమతించిన విషయాలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఏలూరు రేంజ్ డీఐజి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎస్సై పరీక్షలను ఏలూరు పట్టణమునందు ఐదు కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఏలూరు రేంజ్ పరిధిలో 4,162 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లను స్టేట్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ వారు అందించినట్లు వివరించారు. మొదటి రోజు పరీక్షలకు ఏలూరు రేంజ్ పరిధిలో అభ్యర్థులు ఐదు సెంటర్ల లోను ఉదయం 52 మంది అభ్యర్థులు గైరు హాజరైనట్లు,మధ్యాహ్నం 53 మంది అభ్యర్థులు గైరు హాజరైనట్లు తెలిపారు ఏలూరు డిఐజి తో ఏలూరు జిల్లా ఎస్పీడి మేరీ ప్రశాంతి, కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా, అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీధర్ , ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ ఎం జె వి భాస్కరరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు ఏలూరు డిఎస్పి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో దసరా శిక్షణా తరగతులు




**నరసాపురం, మేజర్ న్యూస్ :** పట్టణంలోనిప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం నందు ఈనెల 15 నుండి 24 వరకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయాలకువచ్చే అలవాటు చేసి ,పుస్తక పఠనం చేయించాలనే ఉద్దేశంతో పౌర గ్రంథాలయ సంచాలకులు జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు ఉత్తర్వులు మేరకు దసరా సెలవులు సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పంద నాగేంద్ర త్రినాథ్ , లైబ్రరీ యన్ కే జే ఎల్ ఎస్ కుమారి తెలిపారు. గ్రంథాలయంనందు కథలు వినడం, కథలు చెప్పడం, పుస్తకాలు చదవడం ,పుస్తక సమీక్ష, స్పోకెన్ ఇంగ్లీష్ ,డ్రాయింగ్, పెయింటింగ్ తదితర కార్యక్రమాలు పై పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. కావున విద్యార్థిని విద్యార్థులు ఈ యొక్క దసరా క్యాంపు కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గ్రంథాలయం లో సభ్యత్వం తీసుకొన వలసిందిగా ప్రజలను వారు కోరారు.

## కాశీలో 'శివపురం కథలు' ఆవిష్కరణ

**పెనుగొండ, మేజర్ న్యూస్ :** త్రిశతాధిక కథా రచయిత, కవి ఎం.ఆర్.వి. సత్యనారాయణ మూర్తి కథల సంపుటి "శివపురం కథలు "ని బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం, తెలుగు శాఖాధిపతి ప్రొఫెసర్ బూదాటి వెంకటేశ్వర్లు కాశీలో ఆవిష్కరణ చేసారు.

విశ్వ విద్యాలయం తెలుగు శాఖ ఛాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఫ్రెంచ్ భాష ప్రొఫెసర్ రవీందర్ కుమార్, లింగ్విస్టిక్ ప్రొఫెసర్ జి. ప్రవీణ్, రచయిత్రి, రమ్య సాహితీ సమితి కార్యదర్శి ఎం. రాజేశ్వరి, అశోక్ వర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రచయిత ఎమ్మార్వీ సత్యనారాయణ మూర్తి ని, ప్రొఫెసర్ బూదాటి సత్కరించారు.



## అనాధ ఆశ్రమానికి వైసీపీ నేత సరిత రూ.7వేల వితరణ



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పట్టణంలో చిన్న పిల్లల అనాథ ఆశ్రమానికి వెళ్ళి నిత్యావసర సరుకులు , ఆర్థిక సహాయం రూ7 వేలు ఆర్థిక సహాయం అందజేసిన న్యాయవాది, వైఎస్ఆర్సీపీ మహిళా నాయకురాలు కర్రా జయ సరిత ఈ కార్యక్రమంలో చిన్నారులు నిర్వాహకులు పాల్గొన్నారు.